


# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY

Accredited by NAAC With 'A' Grade

ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in

aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891- 2844000

20 to 26 మార్చి 2022

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan

సంపుటి : 1 | సంచిక : 7 | పేజీలు :6


## ఉన్నత విద్యలో భారతీయ భాగస్వామ్యం అవసరం

దేశాల స్వరూపాలను మార్చేదే పీస్ జర్నలిజం

యుఎన్‌ఓ ఇంటర్నేషనల్ స్టడీస్ డైరెక్టర్ ఆచార్య పాట్రిక్ మాక్ నమారా

అంతర్జాతీయ భాగస్వామ్యంతో మెరుగైన ఫలితాలు

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి

ఉన్నత విద్యలో వినూత్న అవకాశాలకు శ్రీకారం చుడుతున్న సీం జగన్



**ఏయూ న్యూస్, మార్చి :** ఉన్నత విద్య రంగంలో భారతీయ విశ్వవిద్యాలయాల భాగస్వామ్యాన్ని స్వాగతిస్తున్నామని అమెరికాలోని యుఎన్‌ఓ ఇంటర్నేషనల్ స్టడీస్ డైరెక్టర్ ఆచార్య పాట్రిక్ మాక్‌నమారా అన్నారు. మార్చి 19 ఉదయం ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలిదశలో భారత్‌లో భాగస్వామ్యం ఏర్పరచుకునే విశ్వవిద్యాలయాలను గుర్తించడం జరుగుతోందన్నారు. తరువాతి దశలో దీనిని బలోపేతం చేయడం, ఇరుదేశాల మధ్య భాగస్వామ్యాన్ని నెలకొల్పడంలో భాగస్వామ్య దేశాలకు సరస్పరం విధానాల రూపకల్పనలో సూచనలు అందించడం లక్ష్యంగా తన పర్యటన జరుగుతోందన్నారు. భారతీయ విలువలు, సంస్కృతులు, చరిత్ర వంటివి అమెరికావారు నేర్చుకోవాల్సిన

మిగతా 2 వ పేజీలో

## సరికొత్త చరిత్ర లిఖించనున్న ఆంధ్రాయూనివర్సిటీ

**డిఫెన్స్ ఫుడ్ రీసెర్చ్ ల్యాబరేటరీతో అవగాహన ఒప్పందం**

**ఏయూలో ఏర్పాటు చేస్తున్న ఫుడ్ టెస్టింగ్ రీసెర్చ్ ల్యాబ్‌లో డిఎఫ్ఆర్ఎల్ సహకారం**



**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం సరికొత్త చరిత్రను లిఖించడానికి సిద్దమైంది. ప్రతిష్టాత్మకంగా ఏయూలో ఏర్పాటు చేస్తున్న ఫుడ్ టెస్టింగ్ రీసెర్చ్ ల్యాబ్ నిర్వహణలో ప్రతిష్టాత్మకమైన డిఫెన్స్ ఫుడ్ టెస్టింగ్ రీసెర్చ్ ల్యాబ్(డిఎఫ్ఆర్ఎల్) భాగ స్వామ్యాన్ని స్వీకరిస్తోంది. మార్చి 25 ఉదయం మైసూరులోని డిఎఫ్ఆర్ఎల్ ప్రాంగణంలో జరి గిన కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి సమక్షంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, డిఎఫ్ఆర్ఎల్ డైరెక్టర్ డాక్టర్ అనీల్ దత్ సెంవల్‌లు అవగాహన ఒప్పంద పత్రాలపై(ఎంఓయూ) సంతకాలు చేశారు. అవగాహన ఒప్పందంలో భాగంగా ఏయూలో ఏర్పాటు చేస్తున్న ఫుట్ టెస్టింగ్ ల్యాబ్‌కు అవసరమైన సాంకేతిక సహకారం, సాంకేతిక ఉపకరణాల ఏర్పాటులో డిఎఫ్ఆర్ఎల్ తన సహకారాన్ని అందిస్తుంది. భవనం, సాంకేతిక పరికరాలను, ప్రయోగశాలల ఏర్పాటు వంటి మౌళిక వసతులను ఆంధ్రవిశ్వవిద్యాలయం సమకూర్చుతుంది. ఫుడ్ సైన్స్ టెక్నాలజీ అనుబంధ రంగాలలో విద్యార్థులను తీర్చిదిద్దడం, మరింత విస్తృతంగా ఈ రంగంలో పరిశోధనలు జరపడానికి అవసరమైన మేధోపరమైన, సాంకేతిక సహకారాన్ని డిఎఫ్ఆర్ఎల్ అందిస్తుంది. రెండు సంస్థలకు ఉపయుక్తంగా నిలచే విధంగా, సామాజిక ప్రయోజనాన్ని ఆశిస్తూ ఇక్కడ పరిశోధనలు జరుపుతారు. ఈ దిశగా ఏయూతో డిఎఫ్ఆర్ఎల్ కలసి పనిచేస్తుంది. డిఎఫ్ఆర్ఎల్‌కు చెందిన

మిగతా 2 వ పేజీలో

## ఏయూలో పట్టుబిగిస్తున్న భద్రత




- ఏయూలో ప్రవేశానికి ఐడీ కార్డు తప్పని సరి
- అసాంఘిక శక్తులకు అడ్డుకట్ట
- అద్భుత ఫలితాలిస్తున్న వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి ఆదేశాలు
- తొలి వారంలోనే వర్సిటీలో భారీ మార్పులు
- భద్రతపై పట్టు బిగిస్తున్న సెక్యూరిటీ విభాగం

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ప్రవేశాలకు గుర్తింపు కార్డు తప్పనిసరి చేయడం భారీ మార్పులకు నాంది పలికింది. పాలనా పరంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం భద్రతా పరమైన మార్పులకు శ్రీకారం చుట్టింది. గతానికి భిన్నంగా వర్సిటీ భద్రతలో ఎదురయ్యే లోపాలకు స్వస్తి పలుకుతోంది. అసాంఘిక శక్తులకు, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేస్తోంది. సెక్యూరిటీ విభాగం వర్సిటీ భద్రతపై మరింత పట్టు బిగించేందుకు కొండంత బరోసా కల్పిస్తుంది. గత వారం రోజులుగా భద్రతా పరంగా వర్సిటీలో చోటు చేసుకుంటున్న భారీ మార్పులే ఇందుకు నిదర్శనం.

**ఏయూ న్యూస్, మార్చి :** గతంలో వర్సిటీలోని పలు ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలకు వేదకగా నిలిచేవి. మద్దిలపాలెం మార్గంలోని ఏయూ మైదానంతో పాటు, వసతి గృహాలవద్ద బయటి వ్యక్తులు యథేచ్ఛగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారు. మద్యం సేవించడం, కారుల్లో వచ్చి అసాంఘిక చర్యలకు పాల్పడడం, రాత్రిపూట అనుమానాస్పదంగా తిరగడం వంటి కార్యకలాపాలు జరిగేవి. ఐతే ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి వీసీగా బాధ్యతలు తుసుకున్న అనంతం ఈ తరహా కార్య కలాపాలకు తొలి నుండీ అడ్డుకట్ట వేశారు. తొలుత సెక్యూరిటీ విభాగానికి

మిగతా 2 వ పేజీలో

# ఉన్నత విద్య విద్యార్థులకు క్విజ్ పోటీలు

**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్(ఎ.పి.ఎస్.సి. హెచ్.ఇ) ఆంధ్ర ప్రదేశ్‌లోని ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకోసం రాష్ట్ర వ్యాప్త క్విజ్ పోటీలు నిర్వహిస్తోంది. ఈ పోటీల్లో విజేతలకు ప్రైజ్ మనీ అందించనున్నారు. మొదటి స్థానం సంపాదించిన వారికి రూ.లక్ష, రెండో స్థానానికి రూ.60వేలు, మూడో స్థానానికి రూ.30 వేలు, మొదటి నాలుగు జట్లకు వరుసగా రూ.10వేలు చొప్పున అందించనున్నారు. దేశంలో ఏ రాష్ట్ర మండలి ఈ తరహా క్విజ్ పోటీలు నిర్వహించలేదు. గత మూడు సంవత్సరాలలో ఎ.పి.ఎస్.సి. హెచ్.ఇ ప్రారంభించిన సంస్కరణ శ్రేణిలో ఇది మరొక ప్రత్యేకమైన కార్యక్రమం. ప్రతి సంస్థ ఒక టీమ్‌ను మాత్రమే పంపగలదు. ప్రతి బృందంలో ఇద్దరు విద్యార్థులు ఉంటారు. ఈ క్విజ్‌లో ఎలిమినేషన్ క్వాలిఫయ్యర్, క్వార్టర్ ఫైనల్, సెమి ఫైనల్, ఫైనల్ అనే 5 దశలు ఉంటాయి. పాల్గొనేవారందరికీ ఎలిమినేషన్ దశకోసం ఆన్‌లైన్ పరీక్ష ఉంటుంది. రాష్ట్రం నలుమూలల నుండి 40 జట్లను క్వాలిఫయ్యర్ దశకు ఎంపిక చేస్తారు. క్వాలిఫయ్యర్లు సెమి ఫైనల్, ఫైనల్స్ ఏప్రిల్ 20,21,22 తేదీల్లో గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో నిర్వహిస్తారు. పాల్గొనే వారందరికీ ఎ.పి.ఎస్.హెచ్.ఇ ద్వారా వసతి, భోజన సదుపాయం కల్పిస్తారని అధికారులు ప్రకటించారు. దరఖాస్తులు ఈ నెల 26 ఉదయం పదిగంటల నుండి అందుబాటులో ఉంటాయన్నారు. ఏప్రిల్ 4 లోగా దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుందన్నారు. apsche.ap.gov.in/quiz.php లింకు ద్వారా వివరాలు పొందవచ్చన్నారు.

## ఉన్నత విద్యలో భారతీయ భాగస్వామ్యం అవసరం

▶▶ మొదటి పేజీ తరువాయి





ఆచార్య పాట్రిక్ మాక్ నమారాను సత్కరిస్తున్న వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి

అవసరం ఉందన్నారు. రౌండ్ టేబుల్ సమావేశంలో ఏయూ ప్రిన్సిపాల్స్, అధికారులు చేసిన పలు సూచనలను స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ పీస్ జర్నలిజం, కాన్‌ఫ్లిక్ట్ రిజల్యూషన్ విభాగాలుఎంతో కీలక భూమిక పోషిస్తున్నాయన్నారు. పీస్ జర్నలిజం దేశాల స్వరూపాలను మార్పుచేసే శక్తిని కలిగి ఉందన్నారు. ప్రత్యామ్నాయ ఇంధన వనరులు, ఎలక్ట్రానిక్ వాహనాలపై అమెరికా ఆసక్తి చూపుతోందన్నారు. క్రీడలతో దేశాల మధ్య సత్సంబంధాలను నెలకొల్పడం సాధ్యపడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ భాగ్ణస్వామ్యంతో మెరుగైన ఫలితాలను అందించడం సాధ్యపడుతుందన్నారు. అంతర్జాతీయీకరణ ఎంతో అవసరమన్నారు. అంతర్జాతీయ భాగస్వామ్యాలు తాము ఆహ్వానిస్తున్నామన్నారు. ఏయూలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. నేటి తరం విద్యార్థులు వైవిధ్యమైన అవకాశాలపట్ల, అవగాహన కోరుకుంటున్నారని దీనిని అందించే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఇంకుబేషన్, రీసెర్చ్‌ను ప్రోత్సహిస్తున్నామన్నారు. ఏయూలో జరుగుతున్న అబివృద్ధి కార్యక్రమాలను వివరించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి ఉన్నత విద్యలో సునిశిత పరిశీలన, విస్తృత అవగాహనతో వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతామన్నారు. వీటి ఫలితంగా యువతకు మెరుగైన అవకాశాలు ఏర్పడుతున్నాయన్నారు. అమెరికన్ ఎంబసీ ప్రతినిధి జోయ్ క్రిష్టోఫర్ మాట్లాడుతూ మహిళలను ప్రోత్సహిస్తూ వివిధ కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. క్రీడా శిక్షకులకు అమెరికాలో అత్యధిక వేతనాలతో కూడిన ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. విద్యార్థులకు అమెరికా వీసా పొందడంపై అవగాహన కల్పిస్తామన్నారు. ఫుల్‌బ్రైట్ స్కాలర్‌షిప్‌లను ఏయూకు ఆహ్వానించాలని సూచించారు.

కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె. సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఎంఎస్‌ఎంఇ శాఖ అడిషనల్ డెవలప్‌మెంట్ కమీషనర్ చంద్రశేఖర్, డిప్యూటి సెక్రటరీ ఎస్.కె వర్మ, ప్రిన్సిపాల్స్ ఆచార్య కె.శ్రీనివాస రావు, పి.రాజేంద్ర కర్మార్కర్, వి.విజయలక్ష్మి, ఎస్.కె భట్టి, వై.రాజేంద్ర ప్రసాద్, జి.శశి భూషణ రావు, పాలక మండలి సభ్యులు ఆచార్య టి.శోభశ్రీ, జేమ్స్ స్టీఫెన్, డీన్‌లు ఆచార్య కె.బసవయ్య, డి.వి.ఆర్ మూర్తి, టి.షారోన్ రాజు, ఎన్.సత్యనారాయణ, పి. మల్లికార్జున రావు, జానకీరాం, కె.నాగేశ్వర రావు, ఎన్.విజయ మోహన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్సిటీ తరపున ఆచార్య పాట్రిక్ మాక్‌నమారాను వీసీ ప్రసాద రెడ్డి సత్కరించారు.

## ఏయూలో పట్టుబిగిస్తున్న భద్రత

▶▶ మొదటి పేజీ తరువాయి



ఏయూ అధికారులకు ఐడీ కార్డులు అందజేస్తున్న వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి

తప్పనిసరి చేస్తూ వీసీ ఆదేశాలు జారీ చేశారు. ఈ నిర్ణయంతో వర్సిటీలో భద్రతా పరమైన లోపాలకు ఒక్కసారిగా అడ్డుకట పడింది. అసాంఘిక శక్తులు లోపలికి రాకుండా, అవాంఛనీయ కార్యకలాపాలకు చోటు లేకుండా ఏయూ సెక్యూరిటీ విభాగం పట్టు బిగించింది. ప్రతి గేటు వద్ద సిబ్బందిని మోహరించి, వర్సిటీ ప్రవేశానికి తనికీలు నిర్వహిస్తున్నారు. కీలక ప్రదేశాల్లో సీసీ కెమారాలు ఏర్పాటు చేసి నిత్యం అక్కడి కార్యకలాపాలపై నిఘా నిర్వహిస్తోంది. ప్రస్తుతం వర్సిటీలో చోటు చేసుకున్న ఈ మార్పులతో పలు సెంట్రల్ యూనివర్సిటీ తరహాలో భద్రతా ప్రమాణాలు నెలకొన్నాయి.

**మూడు విభాగాలుగా ఐడీ కార్డులు :**

ప్రస్తుతం వర్సిటీలో మూడు రకాల ఐడీ కార్డులను జారీ చేస్తున్నారు. ఇందులో ఆచార్యలకు మెరూన్ కలర్ ఐడీ కార్డు కాగా బోధనేతర ఉద్యోగులకు నీలి రంగు, విద్యార్థులకు పచ్చరంగు ఐడీ కార్డులు మంజూరు చేస్తున్నారు.

ఏయూ కంప్యూటర్ సెక్షన్ ద్వారా ఈ గుర్తింపు కార్డులు జారీ అవుతున్నాయి. ఇప్పటికే 90 శాతం మందికి కార్డులు జారీ కాగా మిగతా వారికి కార్డులు జారీ చేసేందుకు యంత్రాంగం సిద్ధం చేసింది. వివిధ అవసరాలకోసం యూనివర్సిటీకి వచ్చే వారి ప్రవేశానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

## సరికొత్త చరిత్ర లిఖించనున్న ఆంధ్రా యూనివర్సిటీ

▶▶ మొదటి పేజీ తరువాయి





సీనియర్ శాస్త్రవేత్తలు రీసెర్చ్ అడ్వైజరీ కమిటీలో, బిఓస్ సభ్యులుగా నియమితులవుతారు. సంయుక్తంగా పిహెచ్‌డి ప్రోగ్రాం ను నిర్వహిస్తారు. సంయుక్త పరిశోధనలు జరుపుతారు. రెండు సంస్థలకు ఉపయుక్తంగా నిలచే అంశాలపై సదస్సులు, వర్క్‌షాప్‌లను నిర్వహిస్తారు. పరిశోధనలు జరిపిన సంయుక్తంగా పరిశోధన పత్రాలను ప్రచురించడం జరుగుతుంది. ఏయూ విద్యార్థులకు ప్రత్యక్ష జ్ఞానాన్ని అందించే దిశగా డిఎఫ్‌ఆర్‌ఎల్‌లో ఏయూ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు అందిస్తారు.ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఏయూను జాతీయ స్థాయిలో పరిశోధన కేంద్రంగా తీర్చిదిద్దే చర్యలో భాగంగా ఫుట్ టెస్టింగ్ రీసెర్చ్ ల్యాబ్, ఫార్మ టెస్టింగ్ ల్యాబ్, జెనిటిక్ టెస్టింగ్ లాబ్‌ల ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఫుడ్ టెస్టింగ్, రీసెర్చ్ ల్యాబ్‌లో డిఆర్‌డిఓ–డిఎఫ్ఎల్ సహకారం, భాగస్వామ్యం అందించడానికి ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జాతీయ విద్యా సంస్థలకు ధీటుగా ఏయూలో చెయిర్ ప్రొఫెసర్‌ల ఏర్పాటు, ఇంక్యుబేషన్ సెంటర్, నాస్‌కామ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. గతంలో డిఆర్‌డిఓ చీఫ్ సతీష్ రెడ్డి ఏయూను సందర్శించిఏయూలో ఏర్పాటు చేస్తున్న ఫుడ్‌టెస్టింగ్ ల్యాబ్ ప్రాంగణాన్ని సందర్శించారు. ఆయన సూచనలకు అనుగుణంగా నేడు డిఎఫ్‌ఆర్ ఎల్‌తో కలసి పనిచేసే విధంగా ఎంఓయూ చేసుకున్నామన్నారు. కార్యక్రమంలో డిఎఫ్‌ఆర్‌ఎల్ శాస్త్ర వేత్త డాక్టర్ వి.ఏ సంజీన్ కుమార్, డాక్టర్ ఆర్.కుమార్, డిఎఫ్‌ఆర్‌ఎల్ శాస్త్రవేత్తలు, అధికారులు పాల్గొన్నారు. అనంతరం డిఎఫ్‌ఆర్‌ఎల్ ఎగ్జిబిషన్ హాల్, సాంకేతిక విభాగాలను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సందర్శించారు.

## ఐఐఎంతో భాగస్వామ్యం కొనసాగింపు



వీసీ ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ కృష్ణమోహన్‌కు ఉత్తర్వులు అందిస్తున్న ఐఐఎం విశాఖపట్నం సంచాలకులు ఆచార్య చంద్రశేఖర్

**ఏయూ న్యూస్, మార్చి :** ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విశాఖపట్నం ఆంధ్ర విశ్వవిద్యాలయంతో అకడమిక్ కోపరేషన్‌ను మరో ఐదేళ్ల కాలం పొడిగించింది. ఈ మేరకు ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్‌కు ఐఐఎం విశాఖ పట్నం సంచాలకులు ఆచార్య ఎం.చంద్ర శేఖర్ ఉత్తర్వులను అందజేశారు. గతంలో ఏయూ చేసుకున్న అవగాహన ఒప్పందాన్ని అనుసరిస్తూ రెండు విద్యా సంస్థల మధ్య విద్యా సంబంధ భాగస్వామ్యాన్ని మరో ఐదేళ్లకాలం కొనసాగించాలని నిర్ణయించారు. రెండు సంస్థలు పరస్పరం సహకారం అందిస్తూ అభివృద్ధి పథంలో పయనించాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## సామాజిక కార్యక్రమాలపై అవగాహన అవసరం

### ఏయూ కాలేజ్ ఆఫ్ పార్మా ప్రిన్సిపాల్ ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్



మొక్కలు నాటుతున్న ఫార్మా కాలేజి ప్రిన్సిపాల్ ఆచార్య రాజేంద్ర ప్రసాద్

**ఏయూ న్యూస్, మార్చి :** విద్యార్థులు సామాజిక కార్యక్రమాలపై అవగాహన కల్గి ఉండాలని ఏయూ కాలేజ్ ఆఫ్ ఫార్మా ప్రిన్సిపాల్ ఆచార్య వై . రాజేంద్రప్రసాద్ అన్నారు . మార్చి 25న ఏయూ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆధ్వర్యంలో ప్రత్యేక ఎన్ఎస్ఎస్ కార్యక్రమం కొనసాగింది. ఈసందర్భంగా ప్రతి విద్యార్థి ఒక మొక్క నాటి వాటి సంరక్షణబాధ్యత తీసుకోవాలని సూచించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాడు ఫార్మా కళాశాల ఆవరణలో విరివిగా మొక్కలు నాటాలని సూచించారు. భూతలం వేడికి కారణం మొక్కలు డి ఫారెస్టేషన్ జరగడం వలన ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయన్నారు. వీలైనంత వరకూ మొక్కలు నాటినట్లైతే భూతలం వేడిని తగ్గించ వచ్చుని, పర్యావరణ సమతుల్యం చేయవచ్చున్నారు. ఏయూ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ హరనాథ్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం నిషేధించాలన్నారు.




విద్యార్థులను అభినందిస్తున్న వీసీ ప్రసాద రెడ్డి

# ప్రతిభే కొలమానం కావాలి

**ఏయూ న్యూస్, మార్చి :** విద్యార్థులకు ప్రతిభే కొలమానం కావాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగం నుంచి జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్(జెఆర్ఎఫ్)కు ఎంపికైన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో నిర్వహించే పరీక్షల్లో ఏయూ విద్యార్థులు ప్రతిభ చూపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వర్తమాన సమాజానికి ఉపయుక్తంగా, సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలను చూపే దిశగా పరిశోధనలు జరపాలని సూచించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, డిసిఎంఎస్ విభాగాధిపతి ఆచార్య పి. విశ్వనాథం, బిఓఎస్ చైర్మన్ ఆచార్య జాలాది రవి తదితరులు పాల్గొన్నారు.

# హిందీ విభాగంలో లీలకు డాక్టరేట్



లీలను అభినందిస్తున్న వీసీ ప్రసాద రెడ్డి

**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం హిందీ విభాగ పరిశోధక విద్యార్థిని మిడతాడ లీలకు వర్సిటీ డాక్టరేట్ లభించింది. విభాగ పూర్వ ఆచార్యులు సయ్యద్ మెహరూన్ పర్యవేక్షణలో చిత్ర ముద్గల్ నవల ఉపన్యాసాలలో స్త్రీ జీవన ఘర్షణ' అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. మార్చి 21 ఉదయం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి డాక్టరేట్ ఉత్తర్వులను లీల స్వీకరించారు. కార్యక్ర మంలో ఏయూ సీడీసీ డీన్, హిందీ విభాగాది ,పతి ఆచార్య ఎన్.సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిడతాడ లీలను విభాగ ఆచార్యులు, పరిశోధకులు అభినందించారు.

●బంగారు పతకం ఏర్పాటుకు

# పూర్వ విద్యార్థుల ఆర్థిక చేయూత

## అభినందించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి




వీసీ ప్రసాద రెడ్డికి బంగారు పతకం ఏర్పాటుకు అవసరమైన నిధులను అందిస్తున్న పూర్వ విద్యార్థులు

**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం గణిత శాస్త్ర విభాగంలో ఫంక్షనల్ అనాలసిస్ సబ్జెక్ట్‌లో ప్రతిభ చూసి ప్రథములుగా నిలచిన విద్యార్థికి 'ఆచార్య జి.వి. రవీంద్రనాథ్ బాబు బంగారు పతకాన్ని' అందించాలని ఆచార్య రవీంద్రనాథ్ బాబు వద్ద పరిశోధన చేసి డాక్టరేట్‌లు సాధించిన విద్యార్థులు కోరారు. బంగారు పతకం ఏర్పాటుకు వర్సిటీకి రూ.3 లక్షలు నిధిని ఏయూ వీసీ ఆచార్య పి.వి. జి.డి ప్రసాద రెడ్డికి అందజేశారు. తమ అభివృద్ధికి కారణమైన ఆచా ర్యుని పేరుతో బంగారు పతకం ఏర్పాటు చేసి యువతను ప్రోత్స హించాలని నిర్ణయాన్ని వీసీ అభినందించారు. కార్యక్రమంలో ఆచార్య జి.వి రవీంద్రనాథ్ బాబు, డాక్టర్ కె.ఎన్.వి.వి వర ప్రసాద్, డాక్టర్ పి.డి శైలజ, డాక్టర్ ఎం.వినోద్ కుమార్, డాక్టర్ జి.సత్యనారాయణ, పల్ల మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశలో సామర్థ్యాలను పెంపొందించుకోవాలి

**ఏయూ న్యూస్, మార్చి :** ఏయూ యునైటెడ్ సంచిక ఆవిష్కరించిన వీసీ ఆచార్య పి.వి. జి.డి ప్రసాద రెడ్డి విద్యార్థి దశలో ప్రతీ ఒక్కరూ తనలోని సామర్థ్యాలను వృద్ధి చేసుకోవాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం ఏయూ వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో ఏయూ ఇంజనీరింగ్ విద్యార్థుల ఏయూ యునైటెడ్ మూడవ వార్షికోత్సవం, తొలి సంచిక ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన జ్ఞానాన్ని పొందడం, తమ ఆసక్తులకు అనుగుణంగా ముందుకు సాగడం అవసరమన్నారు. అభి,వృది ్ధకి దోహదపడే స్నేహితులను ఎల్లవేళలా కలిగి ఉండాలని సూచించారు. స్నేహం చాలా అవసరమన్నారు. రచనా వ్యాసంగం మంచి అలవాటన్నారు. ఏయూ ఇప్పటికే ఏయూ లుక్స్ పేరుతో ప్రతీ వారం ఒక ప్రత్యేక సంచికను విడుదల చేస్తోందన్నారు. ఇంజనీ రింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తు న్నామన్నారు. విద్యారు ్ధలకు మార్గదర్శనం చేయడంతో పాటు, వారికి అవసరమైన సహ కారాన్ని అందించడం జరుగు తోందన్నారు. కార్యక్రమంలో ఆచార్య పాల్ డగ్లస్, పి.సాయి చరణ్, సంతోష్ పట్నాయకుని, పవన్ నాయక్, రాహుల్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.



ఏయూ యునైటెడ్ సంచిక ఆవిష్కరిస్తున్న వీసీ ప్రసాద రెడ్డి

# బిఓఎస్ చైర్మన్‌గా ఆచార్య వై అబ్బులు నియామకం



ఆచార్య అబ్బులుకు ఉత్తర్వులు అందజేస్తున్న వీసీ ప్రసాదరెడ్డి

**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్విరాన్మెమెంటల్ సైన్స్, ఇంజనీరింగ్ అండ్ మేనేజ్‌మెంట్ విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా ఏయూ సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆచార్యులు వై.అబ్బులు నియమితులయ్యారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి నియామక ఉత్తర్వులను ఆచార్య అబ్బులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆచార్య అబ్బులును ఇంజనీరింగ్ కళాశాల ఆచార్యులు అభినందించారు.

# తెలుగు విభాగంలో శరత్‌బాబుకు పీహెచ్‌డీ

**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం తెలుగు విభాగంలో పరిశోధన చేసినందుకు గాను జాగరాన శరత్‌బాబుకు పీహెచ్‌డీ లభించింది. "నారంశెట్టి ఉమామహేశ్వరరావు బాల సాహిత్యం – పరిశీలన అనే అంశంపై ఆచార్య యోహన్ బాబు, ఆచార్య జర్రా అప్పారావు సంయుక్త పర్యవేక్షణలో ఈ పరిశోధన పూర్తి చేశారు. ఈ మేరకు శరత్‌బాబుకు పీహెచ్‌డీ వచ్చింది. మార్చి 23న ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి పీహెచ్‌డీ ప్రదానం చేసి, శరత్‌బాబును అభినందించారు.



# సామాజిక బాధ్యతతో మెలగాలి

పాలక మండలి సభ్యురాలు ఆచార్య టి. శోభశ్రీ

**ఏయూ న్యూస్, మార్చి :** సమాజంలో ప్రతీ వ్యక్తి సామాజిక బాధ్యతతో నడచుకోవాలని ఏయూ పాలక మండలి సభ్యులు ఆచార్య టి.శోభశ్రీ అన్నారు. మార్చి 21 ఏయూ హెచ్ఆర్‌డిసి సెంటర్‌లో మహాత్మగాంధీ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రూరల్ ఎడ్యుకేషన్‌తో సంయుక్తంగా నిర్వహిస్తున్న ఫ్యాకల్టీ డెవలప్ మెంట్ ప్రోగ్రాంను ఆమె ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఇతరులకు సహాయపడటం ఒక అలవాటుగా మార్చుకోవాలనిసూచించారు. విద్యార్థులను మలచి, మంచి పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యతను అధ్యాపకులు స్వీకరించాలని సూచించారు. సోషల్ వర్క్ విభాగం విశ్రాంత ఆచార్యులు ఎం.లక్ష్మీపతి రాజు మాట్లాడుతూ విభిన్న శాస్త్ర సంబంధమైన పరిజ్ఞానాన్ని నేటితరం యువత కలిగి ఉండాలన్నారు. నూతన విద్యా విధానం దీనిని ప్రోత్స హించే విధంగా ఉందన్నారు. విద్యార్థి మూర్తి మత్వ వికాసానికి దోహ దపడే కార్యక్రామలను నిర్వహించా లన్నారు. మంచి మానవత్వం కలిగిన వ్యక్తులను తయారు చేసే విధంగా కృషిజరగాలన్నారు. కేంద్రం సంచాలకులు ఆచార్య ఎన్.ఏ.డి పాల్ శిక్షణ కార్యక్రమాల విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అధ్యాపకులు పాల్గొన్నారు.




అధ్యాపకులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ఆచార్య టి.శోభశ్రీ

అమెరికన్ కార్నర్‌లో

# విమెన్ - ఎస్.టి.ఇ.ఎం కరెంట్ ట్రెండ్స్‌పై వర్క్ షాప్



**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వ విద్యాలయంలో అమెరికన్ కార్నర్‌లో విమెన్ – ఎస్‌టిఇఎం కరెంట్ ట్రెండ్స్ అంశంపై రెండు రోజుల వర్క్‌షాప్‌ను ఏయూ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.కె భట్టి ప్రారం భించారు. మహిళలు ప్రోత్సహిస్తూ, భాగ స్వాములను చేస్తూ అమెరికన్ కార్నర్ చేపడు తున్న కార్యక్రమాలను అభినందిం చారు. వర్క్‌షాప్‌లో పాల్గొన్న మహి ళలు పొందిన నూతన జ్ఞానాన్నికార్య రూపంలో చూపాలని సూచించారు. అనంతరం యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ ఆచార్యులు డాక్టర్ క్లిఫ్ జింట్‌గ్రాఫ్ మహిళలు శాస్త్ర, సాంకేతిక రంగాలలో సాధిస్తున్న ప్రగతిని ప్రస్తుతించారు. విద్యార్థులకు ఇంటర్న్ షిప్‌లు అందించడం వలన ప్రత్యక్ష జ్ఞానాన్ని పొందడం సాధ్యపడుతుంద న్నారు. విభిన్న నైపుణ్యాలు కలిగిన వారు కలసి పని చేస్తే మెరుగైన ఫలితాలు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు ఆచా ర్య టి.శోభశ్రీ, ఆచార్య క్రిష్ణ మంజరి పవార్, ఆచార్య జేమ్స్ స్టీఫెన్, యుఎస్ కాన్సులేట్ జనరల్ డిప్యూటి కల్చరల్ ఎఫైర్స్ అడ్వైజర్ డాక్టర్ జో క్రిష్టోఫర్ తదితరులు ప్రసంగిం చారు. అనంతరం అతిథులను సత్కరించారు.

# విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన బోధన అవసరం

సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె. శ్రీనివాసరావు



అతిథులను సత్కరిస్తున్న అమెరికన్ కార్నర్ మెంటార్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్ తదితరులు

**ఏయూ న్యూస్, మార్చి :** విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన బోధన అవసరమని ఏయూ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ఆచార్య కె. శ్రీనివాసరావు అన్నారు. మార్చి 22న ఏయూ అమెరికన్ కార్నర్ లో రెండు రోజులు పాటు మహిళ లు మరియు స్టెమ్ ప్రస్తుత ట్రెండ్‌పై సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లా డుతూ అధ్యాపకులకు నైపుణ్యాల ను మెరుగు పర్చేందుకు ఇలాంటి శిక్షణ ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ఏయూ కాలేజ్ ఆఫ్ ఫార్మా ప్రిన్సిపాల్ ఆచార్య రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ స్లిమ్ ఎడ్యుకేషన్ కెరీర్ నైపు ణ్యాల అభివృద్ధికి ముడిపడి ఉంద న్నారు. ఏయూ ఇసి మెంబర్ డాక్టర్ కృష్ణమంజరిపవార్ మాట్లా డుతూ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథ్స్ ఒకే ప్రోగ్రామ్ అనుసం ధానించే ఒక ఇంటర్ డిసిప్లినరీ టీచింగ్ విధా నంగా పేర్కొ న్నారు.

విద్యార్థుల కు నాలుగు విభాగాలను ఎలా నిమగ్నం చేయాలో నేర్పు తుంద న్నారు. ఏయూ ఎగ్జి క్యూటివ్ మెంబర్ డాక్టర్ టి. శోభశ్రీ, అమెరికన్ కార్నర్ మెంటార్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్, కన్వీనర్ ఆచార్య పాల్ డగ్లస్ పాల్గొన్నారు.

# ఏయూ ఆణిముత్యం

ఏపీ ఆర్‌సెట్‌లో చరిత్ర

పురావస్తు శాస్త్రంలో సాహితి స్టేట్ ఫస్ట్

అభినందించిన వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి



**ఏయూ న్యూస్, మార్చి :** ఎ.పి ఆర్ సెట్ పరీక్షలో ఏయూ చరిత్ర సృష్టింది. పురావస్తు శాస్త్రంలో ఎం.సాహితి స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాదించారు. ఆంధ్రా యూనివర్శి టీలో 2018–20 లో ఎం.ఎ హిస్టరీ చదివారు. 2020–21 ఆర్‌సెట్ పరీక్ష రాసిన సాహితి ప్రధమ ర్యాంకు ల్లో నిల్చారు. యుజిసి నెట్, జెఆర్‌ఎఫ్ జూనియర్ రీసెర్చ్ ఫెలోకు కూడా ప్రతిభ సాదిం చారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి. జి.డి. ప్రసాదరెడ్డి మంగళగిరి సాహితికి సర్టిఫికేట్ ఇచ్చి అభి నందిం చారు. ఈసందర్భంగా మాట్లా డుతూ విద్యార్థులు సాహితీని ఆద ర్శంగా తీసుకో వాలని సూచిం చారు. ఎం.ఎ హిస్టరీ ఆంధ్రవిశ్వవిద్యాలయం లో చదివిన నేపథ్యంలో యూని వర్శిటి టాపర్‌గా నిల్చిందని ప్రశంసించారు. విభాగం హెచ్ ఓడి డాక్టర్ సీహెచ్ మధు సూదనరావు పాల్గొన్నారు.

# ఏయూలో మరో మైలు రాయి అమెరికన్ కార్నర్



**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్ర విశ్వవిద్యాలయం కాలేజి ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆవరణలో ఉన్న అమెరికన్ కార్నర్‌లో రెండు రోజుల పాటు విమెన్ అండ్ స్టెమ్‌పై వర్క్ షాప్ నిర్వహించారు. మార్చి 22న జరిగిన ఈ వర్క్ షాపును ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.కె. బట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు వర్క్ షాప్ ప్రయోజనాల గురించి వప్రసంగించారు. ఏయూ కాలేజి ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ఆచార్య కె. శ్రీనివాసరావు, ఏయూ ఈసీ మెంబర్ ఆచార్య టి.శోభశ్రీ, అమెరికా కార్నర్ మెంటార్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్, కన్వీనర్లు ఆచార్య పాల్‌డగ్లస్, డాక్టర్ కృష్ణమంజరి పవార్ తదితరులు పాల్గొని స్టెమ్ ఎడ్యుకేషన్ అనేది ఒక అనుభవ పూర్వక అభ్యాస బోధన అని దీనిలో జ్ఞానం, నైపుణ్యాల అప్లికేషన్ ఇన్ కాంటెస్ట్ ప్రాజెక్టులు కెరీర్ నైపుణ్యాల అభివృద్ధి ముడిపడి ఉందని ఆచార్యులకు పరిశోధకులకు సూచించారు. వీరంతా ఇక్కడ పొందిన పరిజ్ఞానాన్ని తమ తమ కళాశాలలో విద్యార్థులకు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా శిక్షణ ఇచ్చేందకు డాక్టర్ క్లిఫ్ జింట్‌గ్రాఫ్ సదస్సు ముఖ్య ఉద్దేశం వివరించారు. రీజనల్ ఆఫీసర్ యు.ఎస్.ఐ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ అధికారి డాక్టర్ ర్యాన్ అపోలిన్ పెరీరా యు.ఎస్.ఎలో ఎలాంటి ఉద్యోగావకాశాలు ఉంటాయనే విషయం వివరించారు. హైదరాబాద్ ఇ.వి.ఎస్, యునైటెడ్ స్టేట్స్ కౌన్సులేట్ జనరల్, డాక్టర్ జో క్రిష్టోఫర్ అమెరికన్ కార్నర్ స్టెమ్ కార్యక్రమంపై వివరించారు. తెలంగాణా సోషల్ వెల్ఫేర్ రిసిడెన్సియల్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్ సొసైటీ జాయింట్ సెక్రటరీ ప్రొఫెసర్ ప్రవీణ్ మామిడాల కరెంట్ ట్రెండ్స్ ఇన్ స్టెమ్‌పై వివరించారు. హెల్త్ డిస్పెరటీ సెంటర్ స్కూల్ ఆఫ్ మెడిసిన్ ప్రొఫె సర్ వల్లభ్ రాజ్‌షా కేర్ అప్రోచ్ ఇన్ నేటివ్ అమెరికన్ పాపులేషన్‌పై మాట్లాడారు. డాక్టర్ వై. సుజాత ఏరువా విమెన్ ఇన్ స్టెమ్ గురించి వివరించారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు చెప్పి వారి అనుమానాలు నివృత్తి చేశారు.

## ఏడాదిలో సత్ఫలితాలిస్తుంది



ఇండియాలో మూడో అమెరికన్ కార్నర్ ఏయూ లో ఏర్పాటు చేయడం చారి త్రాత్మకం. యు.జి, పి.జి, స్కాలర్‌లు అమెరికాలో చదు వు, ఉద్యోగం పొందేందకు మార్గం సుగమమ వుతుంది. ఏయూతో పాటు ఇతర కళాశాలలో పలు డిపార్టమెంట్ల నుండి ఈ సదస్సుకు హాజర య్యారు. ఏడాదిలో అమెరికన్ కార్నర్ సత్ఫలి తాలిస్తుంది.

కృష్ణ మంజరి పవార్, కోర్సు కన్వీనర్
అమెరికన్ కార్నర్

## మరింత పరిజ్ఞానం పెరుగుతుంది



విమెన్ అండ్ స్టెమ్ అమెరికన్ కార్నర్‌కు ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉంది. ఇలాంటి కార్యక్రమా లు నిర్వహించడం వలన మరింత పరిజ్ఞానం పెంచు కోవచ్చు. ఫ్యాకల్టీ విద్యార్థులకు మంచి పరిజ్ఞా నం అందించ వచ్చు. ఇటువంటి మంచి కార్య క్రమంలో పాల్గొనే అవకాశం కల్పించిన ఏయూ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

బి.బిందు, జువాలజీ డిపార్ట్‌మెంట్
డాక్టర్ వి.ఎస్. కృష్ణ కాలేజి

## అమెరికా వెళ్లే వారికి సంధానకర్త



ఫ్యాకల్టీ పరిశోధకులకు నూతన పరిజ్ఞానం అందించడంతో పాటు, విద్యార్థులు విదేశాలకు వెళ్లి చదువుకొనేందుకు ఈ అమెరికన్ కార్నర్ సంధాన కర్తగా ఉంటుంది. విదేశాల్లో చదవా లంటే కొంత భాషా పరిజ్ఞానం ఉండాలి. ఇక్కడ శిక్షణ ఇచ్చి వారికి విదేశాలకు పంపించే విధం గా సహాయం అందించడమే అమెరికన్ కార్నర్ ముఖ్య ఉద్దేశం. ఇంజనీరింగ్ , గణితశాస్త్రం ఒకే కార్యక్రమంగా అనుసంధానించే ఒక ఇంట ర్ డిసిప్లినరీ టీచింగ్ విధానం అని పేర్కొన్నారు.

ఆచార్య పాల్ డగ్లస్

## నిపుణుల బోధన ఆకట్టుకుంది



అమెరికన్ కార్నర్ ప్రత్యేక లక్ష్యాలను వివరిం చారు. నిపుణులు చెప్పే బోధన చాలా ఆకట్టుకుంది. డాక్టర్ సుజాత మహిళా సాధికారత గురించి విపులం గా వివరించారు. ఔట్ రిచ్ కార్యక ్లాపాలు పూర్తి స్థాయిలో వివ రించారు. ఈ కార్యక్ర్మంలో పాల్గొనేందుకు అవకాశం కల్పించిన ఏయూ అధికారులకు అభినందనలు.

నొంబోసో లోలో ఫకుడ్జే, ఏయూ

## పరిశోధకుల సూచనలు ఉపయోగకరంగా ఉన్నాయి



అమెరికన్ కార్నర్‌లో అమెరికన్ సంస్కృతి, అమెరికన్ వ్యవస్థాపకత, అమెరికన్ ఉన్నత విద్యపై పరిశోధనలు సూచనలు ఇతర రంగాలలో అభివృద్ధి మహిళల ఆరోగ్యంపై విపులంగా తెలుసుకున్నాం. భవిష్యత్ ప్రయ త్నాలకు సంబంధించిన వివరాలు, మెరుగైన పని పరిస్థితులపై వివిధ అధికారులు వివరిం చారు. సందర్భంగా ఏయూ అధికారులకు కృతజ్ఞతలు,

వేద శ్యామ్ , ఏయూ

## యువ నిపుణులను తయారు చేస్తుంది



అమెరికన్ కార్నర్‌లో శిక్షణ పొందడం వలన స్టూడెంట్స్‌కి, మా పిల్లలకు మంచి గైడెన్స్ ఇవ్వగలం. యువనిపుణులను తయారు చేసే విధంగా అమెరికన్ కార్నర్ సహాయ పడు తుంది. ఈ వర్క్ షాప్‌లో ఉన్న ఉపన్యాసాల ద్వారా మరింత పరిజ్ఞానం పెంచుకొనే అవకాశం కల్పించారు. ఈ కార్యక్రమం పరిశోధకులకు ఎంతో ఉన్నత అవశాలు లభించే విధంగా ఉన్నాయి.

ఐ రక్మిణి సిరీష, ఫ్యాకల్టీ, ఏయూ

## తెలుగులో ఈశ్వరరావుకు పీహెచ్‌డీ



**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం తెలుగు విభాగంలో పరిశోధన చేసిన ఎ. ఈశ్వరరావు నుకు పిహెచ్ అవార్డు వచ్చింది. ఈసందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి పిహెచ్ అవార్డు ప్రొసీడింగ్ ఇచ్చి అభినందనలు తెలిపారు.

## మహిళా సాధికారతకు

# చిత్తశుద్ధితో కృషి

### ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి



**ఏయూ న్యూస్, మార్చి :** మహిళా సాధికారతకు చిత్తశుద్ధితో కృషిచేస్తు న్నామని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. మార్చి 19 ఉదయం ఏయూలోని అమెరికన్ కార్నర్‌లో నిర్వహిస్తున్న రెండు రోజుల వర్క్‌షాప్ 'ఇంటర్నే షనల్ కొలాబరేషన్-కరెంట్ ట్రెండ్స్' ముగింపు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మహిళలను భాగస్వా ములుగా చేస్తూ రెండు రోజుల వర్క్‌షాప్‌ను నిర్వహించడం జరి గిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహనరెడ్డి అందించి న చొరవతో ఏయూలో అమెరికన్ కార్నర్ ఏర్పాటు కావడం, నేడు మహిళలను భాగం చేస్తూ వర్క్‌షాప్ నిర్వహించడం సాధ్య పడిందన్నారు. ముఖ్యమంత్రి మహిళల అభివృద్ధిని ఆకాంక్షిస్తున్నారని, దీనికి సాకారం చేసే దిశగా ఇటువంటి సదస్సు లు నిలుస్తాయన్నారు. విశాఖ నగరం ఆనంద నగరంగా, పరిపాలన, ఆర్ధి క రాజధానిగా నిలుస్తుందన్నారు.

అమెరికాలోని యుఎన్‌ఓ ఇంట ర్నేషనల్ స్టడీస్ డైరెక్టర్ ఆచార్య పాట్రిక్ మాక్న మారా మాట్లాడుతూ ఇక్కడ హాజరైన మహిళల నుంచి తాను స్ఫూర్తిని పొందా నన్నారు. ఇక్కడ నేర్చుకున్న అంశాలను ఇతరులకు చేరువ చేయాలని సూచిం చారు. కార్యక్రమంలో డాక్టర్ జె.వి.ఆర్ మూర్తి, జోయ్ క్రిష్టోఫర్, మెంటార్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్, పాల్ డగ్లస్ తదితరులు ప్రసం గించారు. అనంతరం శిక్షణలో పాల్గొన్న వారికి వీసీ ప్రసాద రెడ్డి సర్టిఫికేట్లు ప్రధానం చేశారు.

# ప్రత్యక్ష పరిశీలన చేపట్టిన ఆచార్యులు



**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం హెచ్‌ఆర్ డిసి కేంద్రంలో శిక్షణకు హాజరైన ఆచార్యులు మార్చి 24న ప్రత్యక్ష పరిశీలన కార్యక్రమం చేపట్టారు. నగరానికి చేరువలో ఉన్న శ్రీకృష్ణా పురంలో ప్రజలతో మమేకమై వివి ధ అంశాలను అధ్యయనం చేశా రు. మహాత్మగాంధీ నేషనల్ రూరల్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సౌజన్యంతో నిర్వహిస్తున్న వారం రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం నగరానికి చేరువలో ఉన్న శ్రీ కృష్ణాపురం గ్రామాన్ని సందర్శించారు. ప్రజలతో కలసి వారి ఆర్థిక, సామాజిక అంశాలపై ఇంటింటి సర్వే జరిపారు. ప్రభుత్వ

### ప్రజలతో మమేకమై అధ్యయనం

పథకాలు అందిస్తున్న విధానం అడిగి తెలుసుకున్నారు. ప్రతీ కుటుంబంలో ఆదాయ వనరులు, విద్యా విషయక అంశాలు అడిగి తెలుసుకున్నారు.

పారిశుధ్యం, రోడ్డు, అంగన్‌వాడీ కేంద్రం, వైద్య శాల తదతర వసతులపై ప్రజల అభిప్రాయాలను సేకరించారు. జీవీఎంసీ అధికారుల దృష్టికి తీసుకువెళతారు.




# సమత కళాశాల ఎన్.ఎస్.ఎస్. శిబిరం ప్రారంభం




**ఏయూ న్యూస్, మార్చి :** ఏయూ, సమత కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ 1,2 ఆధ్వర్యంలో 7 రోజుల ప్రత్యేక సేవా శిబిరం శివాజీ పాలెం గవర్నమెంట్ ప్రైమెరీ స్కూల్ లో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వీఎంఆర్‌డీఏ ఛైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లతో సామాజిక మార్పు ఏర్పడుతుందని ప్రతి వాలం టీరు సేవా గుణాన్ని అలవర్చుకోవాలని నవ సమాజ నిర్మాణానికి ప్రతి వాలం టీరు ఆదర్శంగా పనిచేయాలన్నారు. అనంతరం ఆంధ్రా యూనివర్సిటీ ఎన్.ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎస్.హరినాధ్ మాట్లాడుతూ విద్యార్థు లకు ప్రథమ కర్తవ్యం విద్యాభ్యాసం కానీ విద్యాభ్యాసంతో పాటు సేవా గుణం కూడా ప్రతి విద్యార్థి అలవర్చు కోవాలని తెలియజేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్ విజయ రవీంద్ర గారు మాట్లాడుతూ ఒక మనిషి మరొక మనిషికి సహ కరించడం మానవతా లక్షణం. అదే విధంగా పదిమందిలో ఉన్నప్పుడు మన వల్ల ప్రయోజనం కలిగి ఉండాలన్నా రు. ఆవిధంగా పరస్పర సహకారంగా పరోపకారంగా మంచిగా మెలగడమే సంఘ సేవ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి శ్రీనివాసరావు గారు,20వ వార్డు కార్పొరేటర్ ఎం. లక్ష్మి గారు, స్కూల్ హెచ్.ఎం బి.కె దుర్గాకుమారి, ఎన్. ఎస్.ఎస్ కోఆర్డినేటర్స్ జి. వెంకటేశ్వ రరావు, డాక్టర్ బి రాజేష్ కుమార్ గారు. ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు,



# విద్యార్థులు అధ్యాపకుల్లో స్ఫూర్తి నింపాలి

### ఏయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య రాజేంద్రకర్మార్కర్

**ఏయూ న్యూస్, మార్చి:** అధ్యాపకులు విద్యార్థులలో స్ఫూర్తిని నింపాలని ఏయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి . రాజేంద్రకర్మా ర్కర్ అన్నారు . శుక్రవారం ఆంధ్ర విశ్వవిద్యాల యం అమెరికన్ కార్నర్ లో రెండు రోజులు పాటు నిర్వహించే ప్రిపేరింగ్ స్టూడెం ట్ ఫర్ ఇంగ్లీషు లాంగ్వేజ్ టెస్ట్ పై వర్కుషాపు నిర్వహిం చారు. ఈ సంద ర్భంగా ఆయన హాజరై ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. విద్యార్థులకు ఆంగ్ల భాషా సామర్థ్యాలు పెంచేం దుకు ఇలాంటి శిక్షణ ఎంతో ఉపయోగపడు తుందన్నారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం కు అమెరికన్ కార్న ర్ ఒక ప్రతిష్ఠాత్మకమైనదిగా పేర్కొన్నారు. ఇక్కడ ఫ్యాకల్టీ ట్రైనింగ్ తోపాటు పరిశోధకులకు వ్యక్తిగత నైపుణ్యత ఇచ్చే విధంగా అమెరికన్ కార్నర్ కృషి చేయడం పట్ల అభినందించారు. విదేశా లకు వెళ్లే విద్యార్థులు ఇంగ్లీషు పై పట్టు సాదిం చాలన్నారు. అమెరి కాలో మాట్లాడే ఇంగ్లీషు, బ్రిటన్ లో మాట్లాడే ఇంగ్లీషు తేడాలను వివరిం చారు. విద్యార్థులు అందరూ ప్రాంతీయ తేడాలను తెలుసుకోవాల్సి ఉందన్నారు. అధ్యాపకులు ఇంగ్లీషు బోధన ఏ విధంగా ఉండాలో వివరిం చారు. డాక్టర్ సుమ కోదండరామ్ మాట్లా డుతూ విద్యార్థులు విదే శాల్లో వెళ్లేందుకు ఏ విధానం పాటిం చాలనే వివరించారు. లాగ్వేజ్ ఎలా టెస్ట్ చేస్తారు అనే విషయంలో వివరించారు. ఆచార్యులు మాం గనిర్దేశంలో చేయబడే విధంగా ఉడాలని సూచిం చారు. విదేశాలకు వెళ్లే విద్యార్థులు వ్యక్తిగత పరిశీలన గురించి వివరించారు. కీర్తి అజాద్ మాట్లాడుతూ అధ్యాపకులు, పరిశోధకులు స్కోర్ చేయాలంటే ఏ విధమైన చర్యలు తీసు కోవాలో వివరించారు. చదివే పరిజ్ఞానం, రాసే పద్ధతి, వినేవిధానం, మాట్లాడే విధానం గురిం చి వివరించారు. ఈ కార్యక్రమం లో అమెరికన్ కార్నర్ మెంటార్ ఆచార్య ఎం. జేమ్స్ స్టీఫెన్, కన్వీనర్ డాక్టర్ ఎన్. షోలమన్ బెన్నీ, కో కన్వీ నర్ డాక్టర్ ఎస్. దాస్, కో ఆర్డి నేటర్ డాక్టర్ బి. లక్ష్మయ్య, డాక్టర్ ఎస్. రవి, వివిధ యూని వర్శిటీ ఇంగ్లీషు అధ్యాపకులు, వివిధ కళాశా లల ఇంగ్లీషు లెక్చరర్లు పాల్గొన్నారు.







# ఆరోగ్యం విద్య పట్ల సామాజిక బాధ్యత తెలిపేవే క్రీడలు

## వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి

**ఏయూ న్యూస్, మార్చి :** ఆరోగ్యం విద్య పట్ల సామాజిక బాధ్యత తెలిపేందుకు క్రీడలు నిర్వహణ ఎంతో తోడ్పడతాయని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి అన్నారు. మార్చి 21 న సాక్షిప్రీమియల్ లీగ్ క్రికెట్ పోటీలు ఏయూ గోల్డెన్ జూబ్లీ క్రీడామైదానంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేయర్ జి. హరివెంకట కుమారి, ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి పాల్గొని ప్రారంభించారు. అనంతరం వీసీ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో వ్యవహరించాలని కోరారు. మీడియా క్రీడలు నిర్వహించడం వలన విద్యార్థుల్లో నైపుణ్యం పెరుగుతుందన్నారు. యువత దేశానికి వెన్నుముకని, క్రీడల్లో పాల్గొనడం వలన వారి ప్రతిభను వెలికి తీయవచ్చున్నారు. ప్రింట్ మీడియా సాక్షి ప్రతి ఏడాది క్రీడలు నిర్వహించడం పట్ల అభినందించారు. ఇటీవల పుడమి సాక్షిగా కార్య క్రమం నిర్వహించారని ఆ కార్యక్రమానికి తాను హాజరయ్యానన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. మేయర్ జి హరి వెంకట కుమారి మాట్లాడుతూ సాక్షి యాజమాన్యం క్రీడలు నిర్వహించడం పట్ల అభినందించారు. క్రీడాకారుల్లో నైపుణ్యం వెలికి తీసేందుకు ఇలాంటి పోటీలు అవసరమవుతాయన్నారు. ఈ సందర్భంగా టాస్ వేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఏయూ వ్యాయామ విద్యావిభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ ఆచార్య ఎన్. విజయమోహన్, డాక్టర్ వాసుదేవరాజు, సాక్షి ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఏయూ సాఫ్ట్‌బాల్ పోటీలకు పురుషుల జట్టు ఎంపిక



**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆలిండియా యూనివర్సిటీకి వెళ్లే సాఫ్ట్ బాల్ పురుషుల జట్టు ఎంపిక జరిగింది. ఈ సందర్భంగా క్రీడాకారులను ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్ డైరెక్టర్ ఆచార్య ఎన్.విజయమోహన్ మార్చి 23 క్రీడాకారులను అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 24 నుండి 28 వరకూ ఆచార్య నాగార్జున ఈ పోటీలుజరుగుతాయన్నారు. క్రీడాకారులు ప్రతిభ చూపి వర్సిటీకి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏయూ వ్యాయామ విద్యా విభాగం కోచ్ డాక్టర్ కృష్ణారెడ్డి, టీమ్ మేనేజర్ ఫణి, జిమ్ ఇన్‌ఛార్జి ప్రకాష్ పాల్గొన్నారు.

## బాలికల విభాగం కిక్ బాక్సింగ్‌లో 5 బ్రాంజ్ మెడల్స్

### ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో ఏయూ క్రీడాకారుల ప్రతిభ

**ఏయూ న్యూస్, మార్చి :** ఆంధ్రవిశ్వవిద్యాలయం కిక్ బాక్సింగ్ మహిళా క్రీడాకారులు వివిధ వెయిట్ కేటగిరీలో పతకాలు సాధించారు. ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ కిక్ బాక్సింగ్(మహిళలు) మార్చి 24 నుండి 26 వరకూ ఉత్తర ప్రదేశ్‌లో జరిగిన పోటీల్లో ఏయూ క్రీడాకారులు 5 బ్రాంజ్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా వీరిని ఏయూ వీసీ పి.వి.జి.డి ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ వి.కృష్ణమోహన్, వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఆచార్య ఎన్. విజయ్‌మోహన్, వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ ఎ.పల్లవి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.




బాలికల ఆలిండియా ఇంటిర్ యూనివర్సిటీ కిక్ బాక్సింగ్ పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులు, కోచ్ ఆనంద్ బాలు తదితరులు

## ఏయూలో ఉస్సు పోటీలకు

# పురుషుల, మహిళల జట్లు ఎంపిక



**ఏయూ న్యూస్, మార్చి :** ఏయూ ఉస్సు పోటీలకు పురుషులు, మ హిళల జట్టు ఎంపిక ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటికి వెళ్లే ఉస్సు పోటీలకు ఎయూ జట్టు ఎంపిక జరిగింది. పురుషులు, మహిళలు విభాగంలో ఉస్సు పోటీలు పాటియాలలో పంజాబ్ యూనివర్శిటిలో జరగనున్నాయని ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ ఆచార్య ఎన్. జయమోహన్ తెలిపారు. అనంతరం క్రీడాకారులకు అభినందించారు. ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ స్థాయిలో జరిగే ఈ పోటీల్లో క్రీడాకారులు ప్రతిభ కనబరచి, పతకాలు సాధించాలని కోరారు. వివిధ కళాశాలల క్రీడాకారులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోచ్‌లు వైభవి, శ్రీను పాల్గొన్నారు.

## ఏయూ కిక్ బాక్సింగ్ మహిళా జట్టు. ఎంపిక



**ఏయూ న్యూస్, మార్చి :** ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటి మహిళల కిక్ బాక్సింగ్ పోటీలకు వెళ్లే ఏయూ మహిళా జట్టు ఎంపిక జరిగిందని ఏయూ వ్యాయామ విద్యా విభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహన్ తెలిపారు. మార్చి 19 న ఆయన ఎంపికైన క్రీడాకారుల వివరాలు వెల్లడించారు. ఫైట్ 52 వెయిట్లో జి జె చంద్రరేఖ, మైనస్ 55 పాయింట్ ఫైట్లో బి. లిఖిత, ప్లస్ 70 పాయింట్ ఫైట్ డి. వాణి, మైనస్ 52 కిక్ లైట్లో ఎన్. చాందిని, మైనస్ 55 కిక్ లైట్ వి. సంధ్యారాణి, మైనస్ 60 కిక్ లైట్ ఎస్. జ్యోతి, మైనస్ 48 లో కిక్ వి. మాధురి, మైనస్ 70 కిక్ లైట్లో పి. ఎస్ఎస్. ప్రసంగు, ఫుటాకాంటాక్ట్ ప్లస్ 70కి ఎస్. చందన, పాయింట్ ఫైట్ మైనస్ 60లో ఎ.గాయత్రీ ఎంపికయినట్లు తెలిపారు. మేనేజర్‌గా జి. ఆనందబాలు, కోచ్‌గా సిహెచ్ సంతోష్ కుమార్, అసిస్టెంట్ కోచ్‌గా డి సునీల్ కుమార్ వ్యవహరిస్తారన్నారు. ఈ జట్టును వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ ఎ.పల్లవి అభినందించారు.

# మంచి ఆలోచనలతో యువత ముందుకు సాగాలి







**ఏయూ న్యూస్, మార్చి :** అభివృద్ధికి దోహదకారిగా నిలచే ఆలోచనలతో యువ తరం ముందు కు సాగాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. మార్చి 22న ఏయూ స్నాతకోత్సవ మందిరంలో నిర్వహించిన ఏయూ డిసిఎంఎస్ విభాగం ఫ్రెషర్స్‌డే వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్న తంగా ఆలోచించడం, లక్ష్యాలను ఏర్పరచుకోవడం ఎంతో అవసరమ న్నారు. దీనికి సమానమైన ఆలో చనలు కలిగిన వ్యక్తులను కలుపు కుంటూ మీ ప్రయాణం సాగించాలని తెలిపారు. విశ్వవిద్యాల యానికి బ్రాండ్ అంబాసిడర్లుగా విద్యార్థులు నిలవాల్సిన అవ సరం ఉంద న్నారు.

ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడు తూ నాయకత్వ సామర్థ్యాలను అందిపుచ్చుకోవా లన్నారు. ఎంబిఏ కోర్సు ఒక వ్యక్తిత్వ వికాసానికి ఉపకరించే శిక్షణగా నిలుస్తుందన్నారు. విద్యార్థులు తమ భవితను తామే రాసుకోవాలన్నారు. నిబద్ధతో కష్టించే తత్వం కలిగి ఉండటం ఎంతో అవసరమన్నారు.

కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య పి. విశ్వనాథం ప్రసంగిం చారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. విభాగ విద్యార్థుల కు ఏర్పాటు చేసిన వివిధ క్రీడా పోటీలలో విజేతలుగా నిలచిన వారికి బహుమతులను వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అందజేశారు.

Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422